ఉన్నావా.. అసలున్నావా.. ఉంటే కళ్ళు మూసుకున్నావా ఈ లోకం కుళ్ళు చూడకున్నావా ॥2॥
ఉన్నావని కనుగొన్నామని మున్నెందరెందరో అన్నారు
ఉన్నావని చూస్తున్నావని నమ్మి ఎందరో ఉన్నారు ఉన్నావా.. అసలున్నావా..

నీ పేరిట వంచన పెరుగుతు ఉంటే నీ యదటే హింసలు జరుగుతు ఉంటే
మనిషిని మనిషీ దోస్తూ ఉంటే మంచికి సమాధి కడుతూ ఉంటే
రాతి బొమ్మపై నిలిచావు చేతగాని వాడనిపించావు ఉన్నావా.. అసలున్నావా..

నీ భక్తుడనయ్యాను నిత్య దరిద్రుడనయ్యాను ॥2॥
సేవలు చేశాను నా బ్రతుకే నైవేద్యం చేసాను
చేసిన మేలును మరిచే వాడా నువ్వా దేవుడివి నువ్వొక వ్యర్థుడివి
నీకొక పేరూ లేదు రూపం లేదు నీతి లేదు నియమం లేదు నిజానికి నువ్వే లేవు లేవు.. లేవు.. లేవు..



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org